May 27, 2026

| | |
|---|---|
| **Bombay Stock Exchange Limited,**<br>Dept. of Corporate Services,<br>14th Floor, P.J. Towers, Dalal Street,<br>Fort, Mumbai - 400001<br>**Scrip Code: 538891/Scrip ID: MCLOUD** | **National Stock Exchange of India Ltd.,**<br>Dept. of Corporate Services,<br>Exchange Plaza, Bandra- Kurla Complex,<br>Bandra (East), Mumbai - 400051<br>**Symbol: MCLOUD/Series: EQ** |

**Sub: Newspaper Publication pertaining to the Audited Standalone and Consolidated Financial Results of the Company for the quarter and year ended March 31, 2026**

Respected Sir/Madam,

Pursuant to Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed herewith copies of Newspaper Publication published today i.e. Wednesday, May 27, 2026, in the Newspapers viz. – Business Standard (English) and Mana Telangana (Telugu), containing a Quick Response Code and details of the webpage where the Audited Standalone and Consolidated Financial Results for the quarter and financial year ended March 31, 2026, are accessible.

The aforesaid information will be made available on the Company's website at www.magellanic-cloud.com

Kindly take the above information on record.

Thanking You,

Yours faithfully,
**For Magellanic Cloud Limited**

JOSEPH SUDHEER REDDY THUMMA
Digitally signed by JOSEPH SUDHEER REDDY THUMMA
Date: 2026.05.27 14:28:36 +05'30'

**Joseph Sudheer Reddy Thumma**
**Chairman and Managing Director**
**DIN: 07033919**

**Encl:** a/a

# SIGMA ADVANCED SYSTEMS LIMITED
## (FORMERLY MEGASOFT LIMITED)

https://sigmaadvsys.com

**Registered Office:** No.43/1 (# 129 to # 140), Prestige Palladium, 8th Floor, Greams Road, Nungambakkam, Chennai, 600006, Tamil Nadu, India
**Corporate Office:** Survey No 1/1, Plot No 24/A, Hardware Park, Srisailam Road, Kancha Imarat, Raviryala Village, Maheswaram Mandal, Hyderabad, 501510 Telangana, India CIN: L24100TN1999PLC042730, Phone: +91-40-69652222 Email: investors@sigmaadvsys.com

**EXTRACT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31 MARCH 2026**

*Rs. in Lakhs*

| Standalone | | | | Particulars | Consolidated | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| Quarter ended 31 March 2026 | Quarter ended 31 March 2025 | Year ended 31 March 2026 | Year ended 31 March 2025 | | Quarter ended 31 March 2026 | Quarter ended 31 March 2025 | Year ended 31 March 2026 | Year ended 31 March 2025 |
| 13036.13 | 6,878.97 | 38707.74 | 14892.63 | Total income from operations (net) | 32281.54 | 5673.35 | 49187.74 | 10735.60 |
| 4849.59 | 2265.56 | 23398.64 | 3235.81 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary Items) | 12,875.09 | 2,266.11 | 30,946.92 | 3,233.03 |
| 4849.59 | 2265.56 | 23398.64 | 3235.81 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 12,737.57 | 2,266.11 | 29,896.75 | 3,233.03 |
| 4666.21 | 1771.16 | 20062.91 | 2529.67 | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) | 12,844.90 | 864.56 | 26,804.31 | (1,398.46) |
| 4673.35 | 1776.84 | 20076.20 | 2535.35 | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other comprehensive Income (after tax)] | 12894.38 | 167.88 | 26863.43 | (2,095.14) |
| 17623.97 | 7377.00 | 17623.97 | 7377.00 | Equity Share Capital | 17623.97 | 7377.00 | 17623.97 | 7377.00 |
| 29809.29 | 17206.32 | 29809.29 | 17206.32 | Other Equity (Excluding Revaluation Reserve) | 29,216.51 | 10279.45 | 29,216.51 | 10279.45 |
| | | | | Earnings Per Share (after extraordinary items) of Rs. 10/ each | | | | |
| 2.65 | 1.00 | 11.38 | 1.44 | Basic | 7.29 | 0.49 | 15.21 | (0.79) |
| 2.65 | 1.00 | 11.38 | 1.44 | Diluted | 7.29 | 0.49 | 15.21 | (0.79) |

The Financial Results can be accessed by scanning the QR Code

For **Sigma Advanced Systems Limited**
Sd/-
**Sunil Kumar Kalidindi**
Executive Director& CEO
DIN: 02344343

**Date: 25.05.2026**
**Place: Hyderabad**

**Note:** The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results for the quarter and year ended 31 March 2026 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Standalone and Consolidated Financial Results are available on the Stock Exchange websites i.e. www.bseindia.com, www.nseindia.com and website of the Company i.e. https://sigmaadvsys.com/

# MAGELLANIC CLOUD LIMITED

**CIN NO. L72100TG1981PLC169991**

**R.O.:** Dallas Center, 6th Floor 83/1, Plot No A1, Knowledge City Rd, Rai Durg,Hyderabad, Telangana 500032
**Email:** compliance@magellanic-cloud.com, **Tel:** 040-46515454, **Website:** www.magellanic-cloud.com

## AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND FINANCIAL YEAR ENDED ON 31ST MARCH 2026.

In Compliance with Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 ("SEBI Listing Regulations"), the Board of the Directors of Magellanic Cloud Limited ("Company") at its meeting held on Tuesday **26th March 2026**, approved the Audited financial results (standalone and consolidated) for the quarter and financial year ended 31st March 2026 ("results").

The results, along with the Auditors Report (standalone and consolidated) by M/s S G C O & Co LLP, Statutory Auditor of the Company are available on the website of the Company at **www.magellanic-cloud.com/investors** and on the website of the Stock Exchanges i.e Bombay Stock Exchange Limited and National Stock Exchange of India Limited at **www.bseindia.com** and **www.nseindia.com** respectively.

In Compliance with Regulation 47 of the SEBI Listing Regulations, we hereby notify that the same can also be accessed by scanning the following Quick Response (QR) code:

**By Order of the Board**

**Sd/-**
**JOSEPH SUDHEER REDDY THUMMA**
**(Chairman & Managing Director)**

**Place : Hyderabad**
**Date : 26/05/2026**

# MAN Industries (India) Ltd

the line pipe people

**Registered Office :** Man House, 101, S. V. Road, Opp. Pawan Hans, Vile Parle (W), Mumbai - 400 056.
**Website :** www.mangroup.com | **Email :** cs@maninds.org
**CIN :-** L99999MH1988PLC047408

**EXTRACT OF STATEMENT OF STANDALONE AND CONSOLIDATED AUDITED RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH, 2026**

(Rs. in lakhs)

| Sr. No | Particulars | STANDALONE | | | | | CONSOLIDATED | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | | Year Ended | | Quarter Ended | | | Year Ended | |
| | | 31.03.2026 | 31.12.2025 | 31.03.2025 | 31.03.2026 | 31.03.2025 | 31.03.2026 | 31.12.2025 | 31.03.2025 | 31.03.2026 | 31.03.2025 |
| | | Audited | Unaudited | Audited | Audited | Audited | Audited | Unaudited | Audited | Audited | Audited |
| 1 | Total Income from Operations | 1,17,457 | 81,685 | 87,494 | 3,50,832 | 3,17,240 | 1,16,551 | 83,856 | 1,22,122 | 3,59,249 | 3,52,532 |
| 2 | Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 9,467 | 8,173 | 5,686 | 26,308 | 18,550 | 7,297 | 7,629 | 9,118 | 23,694 | 20,835 |
| 3 | Net Profit/(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items) | 9,467 | 8,173 | 5,686 | 26,308 | 18,550 | 7,297 | 7,629 | 9,118 | 23,694 | 20,835 |
| 4 | Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items) | 7,021 | 6,090 | 4,033 | 19,585 | 13,712 | 5,085 | 5,504 | 6,815 | 17,048 | 15,317 |
| 5 | Total Comprehensive Income for the period (Comprising Profit/(Loss) for the period (after tax) and other Comprehensive Income (after Tax) | 8,051 | 6,408 | 4,424 | 20,744 | 14,164 | 6,137 | 5,852 | 7,260 | 18,350 | 15,821 |
| 6 | Paid up Equity Share Capital | | | | 3,750 | 3,237 | | | | 3,750 | 3,237 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | | | | 1,88,454 | 1,38,646 | | | | 2,04,904 | 1,57,490 |
| 8 | Earning Per Share (of Rs. 5/- each) | | | | | | | | | | |
| | Basic (Rs.) | 9.74 | 8.45 | 6.32 | 27.17 | 21.18 | 7.00 | 7.64 | 9.15 | 23.65 | 23.66 |
| | Diluted (Rs.) | 9.58 | 8.31 | 6.09 | 26.72 | 20.39 | 7.00 | 7.51 | 8.82 | 23.26 | 22.78 |

**Notes**

1 The above is an extract of the detailed format of the quarter and 12 months ended financial results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of quarter and 12 months ended Audited Financial Results as reviewed by the Audit Committee on May 25, 2026, and subsequently approved by the Board of Directors on same date are available on the Company's website i.e. http://www.mangroup.com and also available on the websites of Stock Exchanges websites viz BSE Limited (www.bseindia.com) and National Stock Exchange of India Limited (www.nseindia.com).

2 The above results are in accordance with the Indian Accounting Standards (Ind AS) as prescribed under Section 133 of the Companies Act, 2013, read with the relevant Rules issued there under and other accounting principles generally accepted in India. Accordingly, previous period's figures have been reclassified / regrouped/ restated, whenever necessary.

3 The outstanding order book position at the start of current FY 27 is approx. Rs. 3,000 crores to be executed in 6 to 12 months.

THE MAN GROUP Globally Committed

**Place : Mumbai**
**Date : May 25, 2026**

**For Man Industries (India) Limited**
**Dr. R C Mansukhani**
**Chairman**
**DIN - 00012033**

# B.A.G. Films and Media Limited

NEWS 24 Think First

**CIN: L74899DL1993PLC051841**
**Regd Office:** 352, Aggarwal Plaza, Plot No. 8, Kondli, East Delhi, New Delhi-110096
**Corp Office:** FC-23, Sector-16A, Film City, Noida (UP)-201301
**Tel:** 91 120 460 2424, **Website:** www.bagnetwork24.in, **E-mail:** info@bagnetwork.in

## Extract of Audited Standalone and Consolidated Financial Results for the Quarter and Year Ended March 31, 2026

(₹ in lakh)

| Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter Ended | | | Year Ended | | Quarter Ended | | | Year Ended | |
| | 31.03.2026 | 31.12.2025 | 31.03.2025 | 31.03.2026 | 31.03.2025 | 31.03.2026 | 31.12.2025 | 31.03.2025 | 31.03.2026 | 31.03.2025 |
| | (Audited) | (Unaudited) | (Audited) | (Audited) | (Audited) | (Audited) | (Unaudited) | (Audited) | (Audited) | (Audited) |
| Total Income from operation (net) | 1,304.97 | 1,319.02 | 1,082.06 | 4,405.25 | 3,814.28 | 4,292.63 | 3,992.71 | 4,188.62 | 15,007.19 | 13,595.87 |
| Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 42.19 | 227.51 | 43.09 | 425.80 | 154.18 | 417.80 | 26.92 | 835.25 | 769.40 | 1,224.26 |
| Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 42.19 | 227.51 | 43.09 | 425.80 | 154.18 | 417.80 | 26.92 | 835.25 | 769.40 | 1,224.26 |
| Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) | 29.24 | 216.33 | 31.62 | 380.23 | 108.95 | 234.54 | 11.12 | 649.67 | 504.02 | 999.03 |
| Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 39.11 | 216.33 | 52.73 | 390.10 | 130.06 | 271.22 | 11.12 | 632.48 | 540.70 | 981.84 |
| Equity Share Capital | 4,152.66 | 3,956.66 | 3,956.66 | 4,152.66 | 3,956.66 | 4,152.66 | 3,956.66 | 3,956.66 | 4,152.66 | 3,956.66 |
| Earnings Per Share (of ₹2/- each) (for continuing and discontinued operations) - | | | | | | | | | | |
| Basic: | 0.02 | 0.11 | 0.03 | 0.20 | 0.07 | 0.14 | 0.01 | 0.33 | 0.27 | 0.50 |
| Diluted: | 0.02 | 0.11 | 0.03 | 0.19 | 0.07 | 0.11 | 0.00 | 0.27 | 0.22 | 0.41 |

**Notes:**

1) The above Audited Standalone and Consolidated Financial Results for the Quarter and Year Ended March 31, 2026 were reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on May 25, 2026.

2. The above is an extract of the detailed format of Audited Standalone and Consolidated Financial Results for the quarter and year ended on March 31, 2026 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of Audited standalone and consolidated financial results of the Company for the quarter and year ended March 31, 2026 are available to investors on the Stock Exchange websites www.nseindia.com and www.bseindia.com and also on the Comapny's website www.bagnetwork24.in. The same can be accessed by scanning the QR Code provided below:

3. Previous quarter/ year's figures have been regrouped / reclassified , wherever considered necessary.

E24 106.4FM RADIO DHAMAL

Place: Noida
Date : May 25, 2026

**For B.A.G. Films and Media Limited**
Sd/-
**Anuradha Prasad Shukla**
**Chairperson and Managing Director**
DIN : 00010716

# INDSIL HYDRO POWER AND MANGANESE LIMITED

**Regd. Office : "INDSIL HOUSE" 103-107, T.V. Samy Road (West), R.S. Puram, Coimbatore 641 002. Ph. No. 0422-4522922**
**Fax No. 0422-4522925, Email : secretarial@indsil.com | Web : www.indsil.com CIN-L27101TZ1990PLC002849**

**EXTRACTS OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31ST MARCH 2026**

**(₹ in Lakhs except per share data)**

| S. No. | Particulars | STANDALONE | | | | | CONSOLIDATED | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | | Year Ended | | Quarter Ended | | Year Ended |
| | | 31.03.2026 (Audited) | 31.12.2025 (Unaudited) | 31.03.2025 (Audited) | 31.03.2026 (Audited) | 31.03.2025 (Audited) | 31.03.2026 (Audited) | 31.12.2025 (Unaudited) | 31.03.2026 (Audited) |
| 1 | Total Income from Operations (net) | 3,903.11 | 3,694.76 | 3,338.70 | 15,460.28 | 23,823.12 | 3,903.11 | 3,694.76 | 15,460.28 |
| 2 | Net Profit / (Loss) for the period (before tax, Exceptional and / or Extraordinary Items) | 158.91 | 365.04 | (615.06) | 1,521.14 | 9,748.60 | 158.91 | 365.04 | 1,521.14 |
| 3 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary Items) | 158.91 | 365.04 | (1,247.70) | 1,521.14 | 9,115.96 | 158.91 | 365.04 | 1,521.14 |
| 4 | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and / or Extraordinary Items) | 109.37 | 387.68 | (2,525.16) | 1,499.71 | 7,607.92 | 109.37 | 387.68 | 1,499.71 |
| 5 | Total Comprehensive Income for the period (Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive Income (after tax) | 78.51 | 390.00 | (2,461.78) | 1,472.37 | 7,677.66 | 78.51 | 390.00 | 1,472.37 |
| 6 | Equity Share Capital | 2,779.11 | 2,779.11 | 2,779.11 | 2,779.11 | 2,779.11 | 2,779.11 | 2,779.11 | 2,779.11 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | - | - | - | 15,682.03 | 8,438.15 | - | - | - |
| 8 | Earnings per equity share (of Rs.10/- Each) (for continued and discontinued operations) Basic : (in Rs.) | 0.39 | 1.39 | (9.09) | 5.40 | 27.38 | 0.39 | 1.39 | 5.40 |
| | Diluted : (in Rs.) | 0.39 | 1.39 | (9.09) | 5.40 | 27.38 | 0.39 | 1.39 | 5.40 |

**Notes :**

1) The above is an extract of the detailed format of Audited Financial Results for the Quarter and Year ended 31st March, 2026 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Audited Financial Results are available on the Bombay Stock Exchange website (www.bseindia.com) and on the Company's Website (www.indsil.com)

2) The above financial results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meeting held on 25th May, 2026. and review of the same is carried out by the Statutory Auditors of the Company.

3) The results have been prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) prescribed under Section 133 of the Companies Act, 2013 and other recognised accounting practices and policies to the extent applicable.

4) The figures for the previous periods have been re-grouped / re-arranged wherever necessary to make them comparable with those of current period.

5) The Consolidated financial results for the quarter and year ended 31.03.2026 includes financial results of Wholly Owned Subsidiary Company - Indsil Infrastructure Limited


6) The figures for the corresponding previous period in the Consolidated Statement of P&L are not applicable as this is the first period for which consolidation is being carried out. Consequently, the financial figures for the current period are not comparable with the previous period.

**For INDSIL HYDRO POWER AND MANGANESE LIMITED**
**VINOD NARSIMAN**
Whole-time Director
**DIN : 00035746**

Place : Coimbatore
Date : 25.05.2026

# JK TYRE & INDUSTRIES LTD.

*Desh Ka Tyre : JK Tyre*




**CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH, 2026**

(₹ in Crores)

| Sl. No. | PARTICULARS | Quarter ended March 31, 2026 (Audited) | Year ended March 31, 2026 (Audited) | Quarter ended March 31, 2025 (Audited) |
|---|---|---|---|---|
| 1 | Revenue from Operations | 4,223.44 | 16,326.65 | 3,758.60 |
| 2 | Operating Profit (PBIDT) | 546.46 | 2,089.00 | 384.38 |
| 3 | Net Profit before Tax and Exceptional items | 323.18 | 1,188.33 | 146.71 |
| 4 | Net Profit before Tax but after Exceptional items | 276.51 | 1,042.74 | 143.94 |
| 5 | Net Profit after Tax and Exceptional items | 177.96 | 775.90 | 98.66 |
| 6 | Total Comprehensive Income [comprising Profit for the period (after Tax) and Other Comprehensive Income (after Tax)] | 203.12 | 904.65 | 111.62 |
| 7 | Equity Share Capital | 57.66 | 57.66 | 54.80 |
| 8 | Other Equity excluding Revaluation Reserve as shown in Audited Balance Sheet | | 6003.16 | |
| 9 | Earnings Per Share (of ₹ 2/- each) | | | |
| | - Basic (₹) | 6.25 | 27.24 | 3.47 |
| | - Diluted (₹) | 6.25 | 27.24 | 3.47 |

**Notes:**

* The Board has recommended a dividend of ₹ 4.00 per equity share i.e. 200% for the financial year ended 31st March, 2026.
* Standalone financial information of the Company, pursuant to regulation 47(1)(b):

(₹ in Crores)

| PARTICULARS | Quarter ended March 31, 2026 (Audited) | Year ended March 31, 2026 (Audited) | Quarter ended March 31, 2025 (Audited) |
|---|---|---|---|
| Turnover | 3,911.10 | 14,668.99 | 3,425.68 |
| Operating Profit (PBIDT) | 519.25 | 1,964.68 | 365.02 |
| Profit before Tax | 273.39 | 1,001.83 | 147.35 |
| Profit after Tax | 203.65 | 747.78 | 105.02 |

* Exceptional items includes Foreign exchange loss of ₹ 18.03 crores & ₹ 25.95 crores and VRS expense ₹ 28.41 crores & ₹ 30.16 crores for the quarter and year ended 31.03.2026 respectively and incremental retiral obligations due to New labour codes of ₹ 0.23 crore & ₹ 56.98 crores and Stamp duty expense pursuant to the scheme of amalgamation of Nil & ₹ 32.50 crores for the quarter and year ended 31.03.2026.
* The above is an extract of the detailed format of Quarterly and Year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015 (SEBI LODR). The full format of the Standalone and Consolidated Quarterly and Year ended Financial Results are available on the Stock Exchange websites (URL- **www.bseindia.com** and **www.nseindia.com**) and on website of the Company at **https://jktyre.com/investor/quarterly-results**. The same can also be accessed by scanning the QR code provided below.

**JK Tyre adjudged 'Best in Class' ESG rating for the 3rd consecutive year**

New Delhi
26th May, 2026

For JK Tyre & Industries Limited
Raghupati Singhania
Chairman & Managing Director

MEMBER J.K. ORGANISATION

JKTYRE TORNEL

Admin. Office : 3, Bahadur Shah Zafar Marg, New Delhi-110 002, Phone : 91-11-66001112, 66001122
Regd. Office : Jaykaygram, PO – Tyre Factory, Kankroli – 313 342, Rajasthan, Website : www.jktyre.com
Corporate Identity Number : L67120RJ1951PLC045966

# కీలక ఖనిజాలపై భారత్-అమెరికా ఒప్పందం

## చైనా ఆధిపత్యానికి చెక్

**న్యూఢిల్లీ:** అరుదైన ఖనిజాలు, వ్యూహాత్మక లోహాల సరఫరాపై చైనా ఆధిపత్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత్–అమెరికా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. కీలక ఖనిజాల తవ్వకం, ప్రాసెసింగ్, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ద్వైపాక్షిక సహకార వ్యవస్థను మంగళవారం ఖరారు చేశాయి. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా న్యూఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సమక్షంలో ఈ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించారు. "ఇది అత్యంత సమయోచితమైన, కీలకమైన ఒప్పందం" అని జైశంకర్ పేర్కొన్నారు. కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ సరఫరా వ్యవస్థలో తవ్వకం, ప్రాసెసింగ్, రీసైక్లింగ్, పెట్టుబడులు వంటి అన్ని రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించడమే ఈ ఒప్పంద లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా సరఫరా వ్యవస్థలు మరింత స్థిరంగా, విభిన్నంగా మారుతాయని, ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం లభించడంతో పాటు కీలక ఖనిజాల సమర్థ నిర్వహణకు దోహదపడుతుందని జైశంకర్ చెప్పారు. "ప్రపంచంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ భారత్‌అమెరికా సహకారం ఎంత సన్నిహితంగా ఉందో ఈ ఒప్పందం మరోసారి చూపిస్తోంది" అని ఆయన అన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, కీలక ఖనిజాల విషయంలో ఒక్క దేశంపైనే ఆధారపడే పరిస్థితి ప్రమాదకరమని పేర్కొన్నారు. సాంకేతికత, రక్షణ, పరిశ్రమలు, క్లీన్ ఎనర్జీ రంగాలకు అవసరమైన ముడి పదార్థాలు "సింగిల్ సోర్స్ మోనోపోలీ" కింద ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. చైనా ఇటీవల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, వ్యూహాత్మక లోహాల ఎగుమతులపై ఆంక్షలు విధించడం ప్రపంచ టెక్నాలజీ సరఫరా వ్యవస్థలపై ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో సరఫరా గొలుసులను విభిన్నీకరించేందుకు భారత్, అమెరికా కలిసి ముందడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థపై భారత్‌అమెరికా మధ్య కుదిరిన ఒప్పందం రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి స్పష్టమైన నిదర్శనమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన అనంతరం ఆయన మాట్లాడారు.

## క్వాడ్ కూటమి సదస్సుపై చైనా అభ్యంతరాలు

**బీజింగ్:** ఢిల్లీ వేదికగా మంగళవారం జరిగిన క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ కూటమి ఏ మూడో పక్షాన్ని లక్ష్యంగా చేసుకోకూడదని, అలాగే ఏ కూటమి ఘర్షణలో పాలు పంచుకోకూడదని పేర్కొంది. క్వాడ్‌పై చైనా తన వైఖరి ఏమిటో అనేక సార్లు స్పష్టం చేసినట్టు చైనా విదేశీ మంత్రిత్వ అధికార ప్రతినిధి మావో నింగ్ మీడియాకు వివరించారు. క్వాడ్ కూటమి సముద్ర తీర నిఘా పెంపునకు తీసుకున్న నూతన నిర్ణయాలపై స్పందన కోరగా మావోనింగ్ తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. " దేశాల మధ్య సహకారం, ప్రాంతీయ శాం తి, సుస్థిరతకు, పురోగతికి, దోహదం చేయాలే తప్ప ఏ మూడో పక్షాన్ని టా ర్గెట్ చేసుకోరాదని వ్యాఖ్యానించారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ కూటమి దేశాల సదస్సులో ఇండో పసిఫిక్ రీజియన్‌లో పెరుగుతున్న చైనా సైనిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా సముద్ర తీర ప్రాంత నిఘా పెంపునకు, ఇండో పసిఫిక్ రీజియన్ లోని రేవుల మౌలిక సదుపాయాల విస్తరణకు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే కీలకమైన ఖనిజాల, ఇంధన అవసరాలలో సహకారం పెంపొందించుకోడానికి నిర్ణయించారు.

## మళ్లీ పెరిగిన సిఎన్‌జి ధర

### కిలోకు రూ. 2 పెంపు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోను, పరిసర నగరాల్లోను సీఎన్‌జీ ధరలు మరోసారి పెరిగాయి. మంగళవారం కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. రెండు వారాల్లో మూడోసారి ధరలు పెరిగాయి. తాజాగా కిలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09 కి పెరిగింది. ధరల పెంపు విషయాన్ని ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ ధ్రువీకరించింది. దేశం లోని భారీ సిటీ గ్యాస్ కంపెనీ అయిన ఇంద్రప్రస్థ సిఎన్‌జిని ఆటోమొబైల్స్‌కు, పైప్డ్ నేచరల్ గ్యాస్‌ను గృహాలకు, పరిశ్రమలకు ఢిల్లీతో పాటు ఆనుకుని ఉన్న నగరాలకు సరఫరా చేస్తోంది. వంటకోసం వినియోగించే ఇళ్లకు సరఫరా అయ్యే ఈ గ్యాస్ ధరల్లో ఎలాంటి సవరణ జరగలేదు. మే 15 నుంచి జరిగిన నాలుగో పెంపు ఇది. మొత్తంగా ఇప్పటివరకు కిలో సీఎన్జీపై రూ. 4 వరకు పెరిగింది. సోమవారం చమురు కంపెనీలు ఇంధన ధరలను సవరించాయి. పెట్రోల్‌పై రూ. 2.61, డీజిల్‌పై 2.71 వరకు పెంచాయి. మొత్తంగా మే 15 నుంచి సుమారు రూ.7.50 చొప్పున లీటర్‌పై పెంచినట్టయింది. ముంబైలో 14న ధరలు సవరించారు. సిఎన్‌జి కిలోకు రూ.84 పలుకుతోంది. వ్యాట్‌ను బట్టి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి ధరల్లో మార్పు వస్తోంది.

# చైనా దూకుడుకు ముకుతాడు

- సముద్ర నిఘా వ్యవస్థల బలోపేతం
- కీలక ఖనిజాలు, ఇంధనం, పోర్టుల అభివృద్ధితో పరస్పర సహకారం
- ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతల పెంపునకు కృషి
- క్వాడ్ విదేశాంగ మంత్రుల భేటీలో కీలక నిర్ణయాలు



సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆస్ట్రేలియా, భారత్, జపాన్, అమెరికా దేశాల విదేశాంగ మంత్రులు

**న్యూఢిల్లీ:** ఇండోపసిఫిక్ ప్రాంతంలోని చైనాలో పెరుగుతున్న సైనిక దూకుడుకు ప్రతిస్పందనగా క్వాడ్ దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. సముద్ర నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంతో పాటు, కీలక ఖనిజాలు, ఇంధన రంగం, పోర్టు మౌలిక వసతుల అభివృద్ధిలో పరస్పర సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం మంగళవారం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ అధ్యక్షత వహించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిస్తు మోతేగి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, "స్వేచ్ఛాయుత, సమగ్ర ఇండోపసిఫిక్ ప్రాంతానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి దేశం తన సొంత మార్గాన్ని ఎంచుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకునేందుకు పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాం" అని మంత్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సముద్ర భద్రత, పోర్టుల ఆధునీకరణ, కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థ, ఇంధన భద్రత తదితర అంశాలపై కొత్త కార్యాచరణలను ప్రకటించారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో నౌకాశ్రయాల సామర్థ్యాన్ని పెంచడం, సముద్ర మార్గాలపై నిఘాను విస్తరించడం ద్వారా ప్రాంతీయ భద్రతను బలోపేతం చేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి ద్వారా వాణిజ్య రవాణా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగాలని క్వాడ్ దేశాలు స్పష్టం చేశాయి. ఆ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై ఇరాన్ టోల్ విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశాయి. అలాగే తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి భంగం కలిగించే ఏకపక్ష చర్యలను సహించబోమని క్వాడ్ దేశాలు చైనాకు పరోక్షంగా గట్టి హెచ్చరిక జారీ చేశాయి. బలప్రయోగం, బెదిరింపులు, సైనిక ఒత్తిళ్ల ద్వారా ప్రాంతీయ ఆధిపత్యం సాధించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, "ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ముప్పు కలిగించే ఏ విధమైన ఏకపక్ష లేదా అస్థిరపరిచే చర్యలనైనా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు క్వాడ్ దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. సముద్ర భద్రత, ఇంధన సరఫరా, కీలక ఖనిజాల భద్రత, ఉగ్రవాద నిరోధక చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు భారత విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ తెలిపారు. "స్వేచ్ఛాయుత, సమగ్ర ఇండోపసిఫిక్‌కు అనేక కోణాలు ఉన్నాయి. వాటిలో అనేక అంశాల్లో సాధించిన పురోగతిని సమావేశంలో సమీక్షించాం" అని జైశంకర్ చెప్పారు. ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, సరఫరా వ్యవస్థలను మరింత పటిష్టం చేయడం అవసరమని క్వాడ్ దేశాలు భావిస్తున్నాయని ఆయన తెలిపారు. ఇంధనం, ఎరువులు, కీలక ఖనిజాల లభ్యత వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని వెల్లడించారు. "భవిష్యత్తులో ఆర్థిక కార్యకలాపాలు, ఇంధన వాణిజ్యం, సముద్ర వాణిజ్యంలో ఇండోపసిఫిక్ ప్రాధాన్యం మరింత పెరుగుతుంది. అందుకు అనుగుణంగా క్వాడ్ బాధ్యతలు కూడా పెరుగుతాయి. అందుకు మేము సిద్ధంగా ఉండాలి" అని జైశంకర్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదం అనే సాధారణ ముప్పును ఎదుర్కోవడంపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, ఇండోపసిఫిక్ సముద్ర నిఘా సహకార కార్యక్రమాన్ని ప్రారంభించాలని క్వాడ్ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా నాలుగు దేశాల సముద్ర నిఘా సామర్థ్యాలను సమన్వయం చేయనున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ మెరిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని కూడా విస్తరించనున్నట్లు రూబియో తెలిపారు. అలాగే పసిఫిక్ దీవుల్లో పోర్టు మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు కొత్త ప్రాజెక్టులను చేపడుతున్నామని వెల్లడించారు. "ప్రపంచ సముద్ర వాణిజ్యంలో 60 శాతం ఇండో పసిఫిక్ ద్వారానే జరుగుతోంది. అందుకే సముద్ర భద్రత అత్యంత కీలకం" అని ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్ మాట్లాడుతూ, హార్మూజ్ జలసంధిలో నౌకాయాన స్వేచ్ఛను కాపాడేందుకు దౌత్యపరమైన పరిష్కార ప్రయత్నాలకు క్వాడ్ మద్దతు ఇస్తోందన్నారు. ఆ ప్రాంతంలో ప్రయాణించే నౌకలపై టోల్ విధించాలని ఇరాన్ ప్రతిపాదన తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.

# రేపు సిద్ధరామయ్య రాజీనామా?

- నేడు బెంగళూరులో మీడియా సమావేశం
- ముఖ్యమంత్రి పదవికి డికె శివకుమార్‌కు లైన్ క్లియర్
- రాజ్యసభకు సిద్ధరామయ్య, జాతీయ స్థాయిలో కీలక పాత్ర
- ఓబీసీలను ఆకట్టుకునే వ్యూహం దిశగా కాంగ్రెస్
- సిద్ధరామయ్య, డికెతో ఆరుగంటల పాటు హైకమాండ్ మంతనాలు
- నాయకత్వ మార్పు ఊహాగానాలే అని కెసి వేణుగోపాల్ ప్రకటన
- ఉత్కంఠ రేపుతున్న కర్నాటక పరిణామాలు



**న్యూఢిల్లీ:** కర్నాటకలో ఏడాది కాలంగా సాగుతున్న నాయకత్వ మార్పు అంశానికి దాదాపు తెరపడబోతోంది. సిఎం సిద్ధరామయ్య గురువారంనాడు తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు సమచారం. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ తదుపరి సిఎంగా లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. బెంగళూరులో బుధవారంనాడు సిఎం సిద్ధరామయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు ఒక ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. మంగళవారంనాడు ఢిల్లీలో ఆరు గంటల పాటు సాగిన మారథాన్ మంతనాల్లో సిద్ధరామయ్య వైదొలిగేలా హైకమాండ్ ఒప్పించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ రాజకీయాల్లోకి రావాలని ఆయనకు అధిష్టానం సూచించినట్లు సమాచారం. రాజ్యసభకు పంపించి హస్తిన రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. 'మీ గురించి మాకు వదిలెయ్యండి. ఢిల్లీలో అంతా చూసుకుంటాం' అని కీలక నేత ఆయనకు ఆఫర్ చేసినట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మార్గదర్శనం చేయాలని కూడా సూచించినట్లు తెలిసింది. త్వరలో ఖర్గే రాజ్యసభ స్థానం ఖాళీ కానుండడంతో ఆయన స్థానంలో సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు ఢిల్లీ స్థాయిలో ప్రాముఖ్యతను ఇవ్వడం ద్వారా ఓబీసీలను ఆకట్టుకోవాలని కూడా కాంగ్రెస్ వ్యూహంగా కనబడుతోంది. తద్వారా రాహుల్ గాంధీ సామాజిక న్యాయ నినాదానికి బలం చేకూర్చడం అవుతుందని కూడా ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### నాయకత్వ మార్పు ఊహాగానమే అంటున్న హైకమాండ్..

అంతకుముందు రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అనేది లేదని పరోక్షంగా స్పష్టం చేసింది. సోమవారంనాడిక్కడ సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌లతో కాంగ్రెస్ హైకమాండ్ నేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, కెసి వేణు గోపాల్, ప్రియాంక, కర్నాటక ఇంచార్జి రణదీప్ సూర్జేవాల సుమారు ఆరు గంటల పాటు మంతనాలు జరిపారు. అనంతరం సిద్ధరామయ్య, డికెలతో కలిసి బయటకు వచ్చిన కెసి వేణు గోపాల్ మీడియాతో మాట్లాడారు. 'మీరు ఊహించుకుంటున్న దానిపై మేం ఏమీ మాట్లడలేదు, అవన్నీ ఊహాగానాలే. ఇకనైనా వాటిని ఆపేయ్యండి. కర్నాటకలో రాజ్యసభ ఎన్నికలు, ఎంఎల్‌సి స్థానాలపైనే చర్చలు జరిపాం' అని వ్యాఖ్యానించారు. అయితే మీడియా సమావేశంలో అటు సిద్ధరామయ్య కానీ, ఇటు డికె కానీ స్పందించకుండా అక్కడి నుంచి నిష్క్రమించారు. కర్నాటకలో నాయకత్వ మార్పునకే ప్రియాంక గాంధీ మొగ్గు చూపినట్లు సమాచారం. మిగతా నేతలు కర్నాటకలో సామాజిక సమీకరణాలు, వచ్చే ఎన్నికల్లో బిజెపి, జెడిఎస్‌ను ఎదుర్కోవడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది.

# మేం వెళ్లగొట్టకముందే పారిపోండి

- లేకపోతే చట్ట ప్రకారం చర్యలు
- చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?
- పశ్చిమ బెంగాల్ సిఎం సువేందు అధికారి వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్ వెళ్లేందుకు హకీంపూర్‌లో భారీగా గుమిగూడిన అక్రమ వలసదారులు



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో నివాసం ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సిఎం సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. వాళ్లను స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. 'మేం చర్యలు ప్రారంభిం చకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలస దారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలి వెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వాళ్లకు మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలి? దేశ వనరులను ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకీంపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడడం విశేషం.

# నాలుగో ఎమ్మెల్యే రాజీనామా

### ఎఐఎడిఎంకేకు మరో షాక్

**చెన్నై:** తమిళనాడులో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన ఏఐఏడీఎంకేకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ తిరుగుబాటు వర్గానికి చెందిన మరో ఎమ్మెల్యే మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో 234 సభ్యుల తమిళనాడు అసెంబ్లీలో ఏఐఏడీఎంకే బలం 47 నుంచి 43కి పడిపోయింది. అంబాసముద్రం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎసక్కి సుబయ్య తన రాజీనామా లేఖను అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు సమర్పించారు. అనంతరం స్పీకర్ ఆయన రాజీనామాను ఆమోదించినట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా, ఎడప్పాడి కె. పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడీఎంకే వర్గం స్పీకర్‌ను కలిసి, ఇప్పటికే రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించవద్దని కోరింది. సోమవారం రాజీనామా చేసిన ఆ ఎమ్మెల్యేలు అధికార పార్టీ అయిన టీవీకేలో చేరిన తర్వాతే తమ రాజీనామాలు సమర్పించారని, అందులో చట్టపరమైన, విధానపరమైన లోపాలు ఉన్నాయని పార్టీ ఆరోపించింది. ఇక తిరుగుబాటు నేతలు సీవే షణ్ముగం, ఎస్‌పీ వేలుమణి వర్గానికి చెందిన నాలుగో ఎమ్మెల్యేగా ఎసక్కి సుబయ్య రాజీనామా చేశారు. తన నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు. తాను టీవీకేలో చేరతారా అనే ప్రశ్నలకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. అయితే ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌ను కలవడం తప్పేమీ కాదని వ్యాఖ్యానించారు. "అవకాశం వస్తే నేను కూడా ఆయనను కలుస్తాను" అని మీడియాతో చెప్పారు. రాజీనా మా అనంతరం సుబయ్య, టీవీకే సీనియర్ నాయకుడు, రాష్ట్ర మంత్రి ఎన్. ఆనంద్‌తో కలిసి కనిపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ముడి చమురు తగ్గినా పెట్రో ధరలు పెంచుతున్నారేం?



- ప్రభుత్వానికి ఖర్గే ప్రశ్న

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు గత 12 ఏళ్లలో తగ్గుతున్నప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో దేశంలోని ప్రజలకు ఎందుకు ఊరట లభించడం లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. కచ్చితంగా 12 ఏళ్ల క్రితం 2014 మే 26న మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, అప్పుడు ముడి చమురు ధరలు దేశంలో బ్యారెల్‌కు 108.05 డాలర్ల వరకు ఉండేదని, అలాగే డాలర్, రూపాయి మారకం రేటు రూ. 58.59 గా ఉండేదని ఉదహరించారు. ఆనాడు లీటరు పెట్రోల్ లీటరు రూ. 71.51 కు , డీజిల్ రూ.56.71కు లభించేవని ఖర్గే తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈరోజు ముడిచమురు ధర బ్యారెల్ 99 డాలర్ల కన్నా తక్కువగా ఉందని, అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలు లీటరు రూ.102.12, 95.20 వంతున పెరిగాయని పేర్కొన్నారు. ముడి చమురు చవకగా లభిస్తున్నప్పుడు పెట్రోల్ ఎందుకు 42.8 శాతం , డీజిల్ 67.9 శాతం ఎక్కువ ధరకు చేరాయని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుందని ప్రతి ఆర్థిక వేత్తకు తెలుసునని చెప్పారు. రవాణా నుంచి ఆహార వస్తువుల వరకు , సామాన్యులపై ద్రవ్యోల్బణ భారం పెరుగుతోందని విమర్శించారు. పెరుగుతున్న ఇంధన ధరలు మోడీ ప్రభుత్వం " రోజువారీ దోపిడీ" గా ఆరోపించారు.

### మోడీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజాగ్రహం

పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వ అసమర్థత తెలిసి అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ధ్వజమెత్తారు. పాత్రికేయులతో మాట్లాడుతూ " ఇది మోడీ ఎత్తుగడ. పేద ప్రజలను చంపడానికి మెల్లగా విషం ఎక్కిస్తున్నారు. కొంచెం కొంచెం ధరలను పెంచుతున్నారు. కేవలం వారంలోనే ఇంధనం ధరలు రూ.10 నుంచి 12 కు పెరిగాయి. ఈ సమస్యలపై మోడీ దృష్టి సారించకుండా దేశాన్ని వినాశనం వైపు నడిపిస్తున్నారు " అని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం అన్నీ చేస్తున్నానని, త్యాగాలు చేస్తున్నానని, పేదల కోసం పనిచేస్తున్నానని చెబుతుంటారు. కానీ ద్రవ్యోల్బణం భారం పెరిగి ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాగే ద్రవ్యోల్బణం పెరుగుతుంటే నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుంది. ఫ్యాక్టరీలు మూత పడతాయి. ఎంఎస్‌ఎంఇలు, చిన్నతరహా పరిశ్రమలు మూత పడతాయి. అప్పుడు ఏం జరుగుతుంది ? " అని ప్రశ్నించారు. పేపర్‌లీక్ సమస్యలు పెరిగాయి. ఈ సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ విస్మరించి ప్రపంచంలోని దేశాలన్నీ మోడీ తిరుగుతున్నారు " అని ఖర్గే ధ్వజమెత్తారు.

## 20 ఏళ్ల జైలు శిక్ష.. ఇప్పటికి 16 సార్లు పెరోల్

- గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు మరోసారి పెరోల్



**చండీగఢ్:** ఇద్దరు శిష్యురాళ్లపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్(డేరా బాబా)కు మరోసారి 30 రోజుల పెరోల్ మంజూరైంది. దీంతో ఆయన మంగళవారం ఉదయం రోహ్‌టక్‌లోని సునారియా జైలు నుంచి విడుదలయ్యారు. 2017లో దోషిగా తేలిన తర్వాత రామ్ రహీమ్ జైలు నుంచి బయటకు రావడం ఇది 16వ సారి కావడం గమనార్హం. పెరోల్ కాలంలో ఆయన సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలోనే ఉండనున్నట్లు డేరా ప్రతినిధి, న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. ఇటీవల జనవరిలో కూడా ఆయనకు ఇదే తరహా పెరోల్ లభించింది. అంతకుముందు 2025 ఆగస్టులో 40 రోజుల పెరోల్, 2025 ఏప్రిల్‌లో 21 రోజుల ఫర్లో, 2025 జనవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు 30 రోజుల పెరోల్ మంజూరయ్యాయి. అలాగే 2024 అక్టోబర్ 5న జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్టోబర్ 1న 20 రోజుల పెరోల్ ఇచ్చారు. 2024 ఆగస్టులో 21 రోజుల ఫర్లో, 2022 ఫిబ్రవరిలో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మూడు వారాల ఫర్లో కూడా లభించింది. రామ్ రహీమ్‌కు పదేపదే పెరోల్, ఫర్లో మంజూరు చేయడంపై గతంలో సిక్కు సంస్థలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా, 2002లో జర్నలిస్టు హత్య కేసులో రామ్ రహీమ్‌కు ప్రత్యేక సీబీఐ కోర్టు విధించిన జీవిత ఖైదు శిక్షను ఈ ఏడాది మార్చిలో పంజాబ్‌హర్యానా హైకోర్టు రద్దు చేసి ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. అలాగే డేరా మాజీ మేనేజర్ రంజిత్‌సింగ్ హత్య కేసులో కూడా 2024 మేలో ప్రత్యేక సీబీఐ కోర్టు తీర్పును హైకోర్టు కొట్టివేసి రామ్ రహీమ్‌తో పాటు మరో నలుగురిని నిర్దోషులుగా విడుదల చేసింది.

## బిజెడికి దేబాశిష్ గుడ్‌బై.. బీజేపీలో చేరిక



**న్యూఢిల్లీ:** నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతా దళ్ (బిజెడి)కు మరో గట్టి దెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ ఎంపీ దేబాశిష్ సమంతరాయ్ మంగళవారం బీజేపీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు దేబాశిష్ సుదీర్ఘ కాల సన్నిహితుడు. సోమవారం నాడు బిజూ జనతా దళ్ పార్టీ సభ్యత్వానికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇటీవల పార్టీలో తనను తక్కువ చేసి చూస్తున్నారని సమంతరాయ్ ఆరోపించారు. బీజేడీ రాజ్యసభ ఎంపీలు సుజీత్ కుమార్, మమతా మహంత బిజూ జనతాదళ్ పార్టీకి గుడ్‌బై చెప్పిన కొన్ని నెలలకు సమంతరాయ్ పార్టీని విడిచిపెట్టారు. సుజీత్‌కుమార్, మమతా మహంత తరువాత బీజేపీ టికెట్‌పై రాజ్యసభకు ఎన్నికయ్యారు.


MAGELLANIC CLOUD LIMITED

CIN NO. L72100TG1981PLC169991

ఆర్.ఓ.: డల్లాస్ సెంటర్, 6వ అంతస్తు 83/1, ప్లాట్ నెం. ఎ1, నాలెడ్జ్ సిటీ రోడ్, రాయదుర్గ్, హైదరాబాద్, తెలంగాణ-500032
ఇ-మెయిల్: compliance@magellanic-cloud.com, టెలి: 040-46515454, వెబ్‌సైట్: www.magellanic-cloud.com

**31 మార్చి, 2026 నాటి త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సరం ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర & ఏకీకృత ఆర్థిక ఫలితాలు**

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్)కు అనుసరిస్తూ, **మగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ("కంపెనీ")** డైరెక్టర్ల బోర్డు వారు **తేది: 26 మార్చి, 2026 మంగళవారం** జరిగిన వారి సమావేశంలో **31 మార్చి, 2026** త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు (స్వతంత్ర మరియు ఏకీకృత) ("ఫలితాలు") ఆమోదించినారు.

M/s SGCO & Co LLP, కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల నివేదిక (స్వతంత్ర మరియు ఏకీకృత)తో పాటు ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ **www.magellanic-cloud.com/investors** మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ వరుసగా **www.bseindia.com** మరియు **www.nseindia.com** లో లభించును.

సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 47ను అనుసరిస్తూ, దిగువ తెలిపిన క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్‌ను స్కానింగ్ చేయడం ద్వారా కూడా వాటిని పొందవచ్చునని మేము తెలియజేయుచున్నాము.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 26.05.2026

బోర్డు ఉత్తర్వు ద్వారా
సం/-
జోసెఫ్ సుధీర్ రెడ్డి తుమ్మ
(చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్)